విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

చెరువులు నింపాలి

విశాలాంధ్ర-గుడివాడ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 10న కాలవల ద్వార విడుదల అయే నీటిని పంపుల చెరువును నింపేందుకు ప్రతి సిబ్బంది అందుబాటులో ఉండి కృషి చేయాలని మున్సిపల్ అసిసెంట్ కమిషనర్ డి.టి.వి కృష్ణారావు అన్నారు. సోమవారం స్థానిక పెద్దఎరికిపాడులోని హెడ్ వాటర్ వర్క్సులోని పంపుల చెరువును అసిసెంట్ కమిషనర్ కృష్ణారావు పరిశీలించి, చెరువులోని నీటి నిల్వలను అడిగి తెలుసుకున్నారు. అనతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన తాగునీటి చెరువులను నింపేందుకు పైనుండి గుడివాడ ఛానల్‌కు నీరు వస్తుందన్నారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి కాలువల ద్వారా తాగునీటి చెరువులను నింపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. కాలువ నుండి విడుదలయ్యే నీరును ప్రతేకంగా మోట్లార్లు వినియోగించి తాగునీటి చెరువును నింపేందుకై ప్రతి ఒక్క సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంపల చెరువు సిబ్బంది, ఇంజనీరింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

కేయూలో పటిష్ట ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి అక్కడ ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ హాళ్లఏర్పాట్లు పరిశీలించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోలైన ఓట్లతో కూడిన ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరుచుటకు తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలతో ఎన్ని వాహనాలు వస్తాయి, వాటికి ఏర్పాటు చేయాల్సిన పార్కింగ్ గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో కే చంద్రశేఖర రావు, ఏఎస్పీలు జి వెంకటేశ్వరరావు, ఎస్ వి డి ప్రసాద్, ఆర్డీవో ఎం వాణి, ఏడి సర్వే మనీషా త్రిపాఠి, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, డ్వామా పీడి జీవి సూర్యనారాయణ, ఆర్&బి ఈఈ శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు,తదితరులు పాల్గొన్నారు.

నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలి

కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని జిల్లాలో అన్ని చెరువులు నింపుటకు పటిష్ట చర్యలు చేపట్టి, తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో తమ ఛాంబర్ లో ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మత్స్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, కాలువల ద్వారా విడుదల చేస్తున్న నీటిని తాగునీటి చెరువులు నింపుటకు తీసుకుంటున్న చర్యలు సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడి జీవి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర నాయక్, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఆర్‌బికేల ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ విజ్ఞప్తి చేశారు. మాసులు చేసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఆర్‌బికే ల ద్వారా కొనుగోలు చేసేవిధంగా చర్యలకు తీసుకోవాలని చల్లపల్లి తహశీల్దార్ సుమతిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రభుత్వం ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిలిపివేసిందని తెలిపారు. చల్లపల్లి మండల పరిధిలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కల్లాల్లో మిగిలిందని పేర్కొన్నారు. ఆర్‌బికేల ద్వారా కొనుగోలు నిలుపుదల చేయడంతో రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటే తక్కువ ధరకు తీసుకుంటున్నట్లు వివరించారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలుబుచ్చారు. వెంటనే ప్రభుత్వం ఆర్బికేల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, నియోజకవర్గ అధ్యక్షులు వేమూరి రత్నగిరి రావు, రైతు నాయకులు హనుమానుల సాయిబాబు, కొల్లూరి శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, గోగినేని రత్తయ్య, మొహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిన 20 మంది కార్మికులు

విశాలాంధ్ర-గుడివాడ : ఆటో నగర్‌కు చెందిన వివిధ కార్మిక సంఘాలకు చెందిన 20 మంది కార్మికులు ఏఐటీయూసీలోకి చేరారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డు లోని సీపీఐ గుడివాడ నియోజవర్గ కార్యలయంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌కి చెందిన వివిధ యూనియన్‌లకు చెందిన 20 మంది కార్మికులు ఏఐటీయూసీలో సభ్యత్వం స్వీకరించారు. అనతరం కార్మికులకు ప్రకాష్‌బాబు నూతనంగా చెరిన కార్మికులకు ఏఐటీయూసీ కండువాలు కప్పి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికుల హక్కుల కోసం పోరాటలు చేసి అనేక కార్మిక హక్కులను సాధించందన్నారు. కార్మికులకు ఇఎస్ఐ, ఇపిఎఫ్‌ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కార్మికవర్గ పక్షపాతిగా ఏఐటీయూసీ విశాఖ ఉక్కును ప్రభుత్వ సెక్టార్గాగానే కొనసాగాలని రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో గుడివాడలో వేలాది ముఠా కార్మికులు సభ్యత్వం కలిగి అసంఘటిత రంగంలోని ముఠా కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏదైనా ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ చెల్లించాలన్నారు. ఏఐటియుసి రాష్ట్రంలో 10 లక్షల మందికి పైగా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కె.సురేష్, జి,ముసలయ్య, రంజిత్‌కుమార్, బాలు, ధనుష్, సన్నీ, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్, నానిబాబు, దిలీప్‌లకు ఏఐటీయూసీ కండువాలు కప్పి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మస్టర్ విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ఉపాధి హామీ పథకం కూలీలకు ఆన్. లైన్ హాజరు. విధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొవ్వ మండల పరిధిలోని అవురు పూడిలో ఉపాధి పనులను సోమవారం పరిశీలించిన అనంతరం కూలీల సమస్యపై స్పందించారు. ప్రభుత్వం కూలీలకు ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రాంతంలో కూలీలకు దాహార్తి తీర్చడానికి తాగునీరు, మజ్జిగ, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయవలసి ఉన్నామండలంలో జరుగుతున్న పని ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దాఖలాలు కానరావడం లేదని ఆరోపించారు. మండుటెండలో వడగాల్పులు వీస్తున్నాకూలీలు పని చేస్తున్న తీరును చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోజువారి వేతనం 300 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కూలీలకు 260 నుండి270 రూపాయల కన్నా ఎక్కువ రావటం లేదని తన దృష్టికి కూలీలు తెచ్చారని తెలిపారు. నెట్ అనుకూలంగా లేకపోవడంతో పని ప్రాంతం నుండి వేరే ప్రాంతంలోకి వెళ్లి మస్టర్ వేయించుకోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ వచ్చి ఫోటోలు తీసి మస్టర్ వేసే వరకు కూలీలు వేచి ఉండాల్సి వస్తోందని దీనితో వారుఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. పని ప్రాంతంలోనే గతంలో కొనసాగినమేట్లు మస్టర్ వేసేవిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పని ప్రాంతంలో కూలీలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌తో కమిషనర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సోమవారం నగర కమిషనర్ సిహెచ్.వి.వి.ఎస్.పాపిరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏ సమయంలో వచ్చినా తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు. ప్రస్తుతం నగర పరిధిలో పారిశుద్ధ్యం సక్రమంగానే ఉన్నదని, నగరంలోని ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేవని, అలాగే రానున్న రోజుల్లో పారిశుద్ధ్య సమస్యలు నగరంలో లేకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ, కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, సిద్ధిరెడ్డి మౌలాలి, కర్నాటి అర్జున్‌రావు, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న టిప్పర్

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం సావరిగూడెం లో రోడ్ ప్రమాదం జరిగింది. గన్నవరం పోలీసులు కథనం ప్రకారం కేసరపల్లి నుండి సావారిగూడెం మార్గమధ్యంలో ట్రాక్టర్ ని ఢీ కొన్న లారీ,ట్రాక్టర్ పై వెళుతున్న కూలీలను ఢీకొట్టిన టిప్పర్ లారీ సావరిగూడెం గ్రామానికి చెందిన 30 మంది కూలీలు ఉప్పులూరు కూలీ పనులకు వెళుతుండగా జరిగిన ఘటన ఈ ప్రమాదంలో సావారిగూడెం గ్రామానికి చెందిన నేలపాల నాగేశ్వరమ్మకు రెండు కాళ్లు విరిగిన వి ఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనంనికి బ్రేక్ డౌన్.మరో వాహనం కోసం వేచిసుస్తున గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకున్న గన్నవారాం పోలీసులు గాయపడింది వారిని పిన్నమనేని ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి చెరువులు నింపాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-గుడివాడ : కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు ఈ నెల విడుదల కాలవల ద్వార విడుదల అయే నీటిని త్రాగునీటి చెరువులను నింపలని ఎంపిడివో కె.జ్యోతి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సమావేశంలో అమె మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన త్రాగునీటి చెరువులను నింపేందుకు పైనుండి గుడివాడ ఛానల్‌కు నీరు రావడం జరుగుతుందన్నారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి కాలువల ద్వారా త్రాగునీటి చెరువులను నింపేందుకై తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. కాలువ వెంబడి అనాథరైజ్డ్ మోటార్లు ఏమైనా ఉంటే వెంటనే వాటిని తొలగించి, సక్రమంగా త్రాగునీటి చెరువులను నింపేందుకై ప్రతి చెరువుకి ఒక పర్యవేక్షణ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ప్రతి అధికారి త్రాగు నీటి చెరువులను 100 శాతం నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్లూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావు, ఇపిఆర్‌డివో డి.వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఇ అబ్దుల్ బెగ్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగరాజు మాస్టారుకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని అవురిపూడి (ఏ ఏ) ఎఫ్బి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్ము నాగరాజు పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అధికారులకు సైతం ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని ప్యాప్టో యూనియన్ నేతలు సోమవారం మండల విద్యాశాఖ అధికారి-2 కే శ్రీలక్ష్మి కి లేఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఒక ఉపాధ్యాయునిపై ఆరోపణలు ఆ పాఠశాల పిల్లల తల్లిదండ్రులు చేయాల్సి ఉంటుందని అయితే పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి చేసిన నిరాహార ఆరోపణలపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలపై బయట వ్యక్తులు మరొకరు ఇలా చేయటానికి సాహసించకుండా చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన ప్యాప్టోనేతలులోఎండి ఇంతియాజ్, పి శివకుమార్, కే శివ నాగరాజు, పి .శాంతిలక్ష్మి, ఎస్.వరప్రకాష్ ఉన్నారు.

41 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్ర పరిధిలోని కూచిపూడి హెల్త్ క్లినిక్ లో సోమవారం నిర్వహించినవైద్యపరీక్షలలో 41 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మొవ్వ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.వేద రాజ్ పాల్గొని రోగులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేడీస్ సూపర్వైజర్ విజయ కుమారి, ఏఎన్ఎం డి వసుంధర, సి.హెచ్.వో. కే దివ్య, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, 104 డీఈఓ కైలా కోమలి, ఆశా వర్కర్స్ జశాంక, పద్మజ, విజయలక్ష్మి, శ్యామల పాల్గొన్నారు.

నగదు పట్టివేత

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలోని హనుమంతపురం అడ్డరోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా కారులో ప్రయాణిస్తున్న ఉయ్యూరుకి చెందిన శనగపాటి వెంకట బాలకృష్ణ వద్ద రూ. 79,520 ఎలాంటి రశీదులు లేకపోవటంతో సీజ్ చేశామని, సదరు నగదు సీజ్ చేసిన విషయం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమాచారం తెలిపారని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

నేడు ఉగాది సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విముదా ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఈ నెల 9న(నేడు) బందరు రోడ్డులోని విజయకృష్ణ సూపర్ మార్కెట్ పైన గల అమరావతి కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లయన్ డి.దుర్గాప్రసాద్,డాక్టర్ రామ్ చంద్,లయన్ పి రమేష్,అప్పారావు తెలిపారు.సోమవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ లో వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను హీరోయిన్ శాంతి ప్రియ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది వేడుకలు పురస్కరించుకుని విద్య,వైద్య, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఉగాది పురస్కారాలు అందజేయనునట్లు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నూతన హీరోయిన్ శాంతి ప్రియ(దర్శిని మూవీ ఫేమ్) హాజరయి ప్రారంభిస్తారన్నారు.ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు జరిగే వేడుకల్లో పలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హైస్కూల్‌లో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి మండవ కిరణ్మయి సోమవారం సాయంత్రం కూచిపూడిలో తాను పదవ తరగతి వరకు చదువుకున్న శ్రీ సిద్ధేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్‌ను సందర్శిం చారు. ఆ సమయంలో ఆమె గత మధురస్మృ తులనుగుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఆమె తన జన్మస్థలమైనబార్లపూడి గ్రామానికి వెళ్తూ మార్గమధ్యంలో చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను, పక్కనే గల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠాన్ని సందర్శించారు. ఆ రోజుల్లో పాకల్లో గల పాఠశాలలో చదువుకున్నామని బార్లపూడి నుంచి నడిచి పాఠశాలకు వచ్చేవారం అని ఆమె బంధువులు పేర్కొన్నారు. అంతకుముందుగా మండలంలోని పెదసనగల్లు గ్రామంలో బంధువుల సమక్షంలో గడిపారు. ఈ సందర్భంగా ఆమె 1984-85 విద్యా సంవత్సరంలో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను, తన సహచరులను, ఆటలతో గడిపిన క్రీడా ప్రాంగణాలు తదితర అంశాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెమ్మాని శేష సాయికుమార్ న్యాయమూర్తిని పూలదండతో శాలువాతో సత్కరించారు. అనంతరం బార్లపూడిలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ప్రధానార్చకులు దీవి రామకృష్ణమాచార్యులు తో మాట్లాదారు అనంతరం అస్వస్థతగా నున్న బంధువుమాజీసర్పంచ్ కోనేరు రాజేంద్రప్రసాద్ (బుల్లి బాబు) ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుమారుడు లక్ష్మణరావు, కోడలు మేక రాణి లతో ముచ్చటించారు. కూచిపూడి ఎస్ఐ టి శ్రీనివాస్ ప్రోటోకాల్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

రూ.66 లక్షలతో రోడ్డుకు మరమతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారికి 66 లక్షల రూపాయలతో మరమత్తులు చేపట్టారు. సోమవారం వంతెన సెంటర్ నుండి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పనులకు శ్రీకారం చుట్టగా ఆర్ అండ్ బి డి.ఇ వరలక్ష్మీ పనులను పర్యవేక్షించారు. అవనిగడ్డ- కోడూరు ప్రధాన రహదారికి 16 కోట్ల రూపాయలతో రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, అవనిగడ్డ - నాగాయలంక ప్రధాన రహదారికి 66 లక్షల రూపాయలతో ప్యాచ్ వర్కులు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు.

నేడు పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయంలో ఉగాధి పర్వదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు పంచాంగ శ్రావణ కార్యక్రమం జరుగుతుందని ఆలయ అర్చక బృందం సోమవారం తెలిపారు. దివి వాసుదేవ సీతారామకృష్ణచే పంచాంగ శ్రవణం జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వలంటీర్ల రాజీనామాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కాజ-1, కాజ-2 సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లలో24 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ అధికారి జి చంద్రశేఖర రావుకుసోమవారం అందజేశారు. అలాగే పెదముత్తేవి సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లలో 19మందివాలంటీర్లు తమ రాజీనామాలను సైతం సోమవారం ఎండిఓ కి అందజేశారు. వీరు శనివారం నాడు రాజీనామా చేసి తమ పత్రాలను గ్రేడ్ వన్ కార్యదర్శి వక్కలగడ్డ నరసింహారావుకు అందజేయగా ఆయన సూచనల మేరకు సోమవారం తమ రాజీనామా పత్రాలను నేరుగా మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర రావు అందజేశారు. ఇదే విషయాన్ని ఆయన విలేకరులకు వెల్లడించారు.

ఓటరు చైతన్యంపై నరసం కవితల పోటీకి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) వినూత్న రీతిలో ఓటరు చైతన్యం అనే అంశంపై కవయిత్రులను మాత్రమే ఆహ్వానించిన కవితల పోటీలకు విశేష స్పందన లభించిందని నసరం గౌరవాక్షురాలు తేళ్ల అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులకు సామాజిక బాధ్యత ఉంది, ఉంటుంది అని నరసం గుర్తించిందన్నారు. కవులు సకాలంలో స్పందించి సామాజిక స్పృహతో చక్కని ఆలోచనాత్మకమైన విధానంతో తమ కవితలను రాసి పంపించారని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని కవయిత్రులలో విజేతలను ఆమె ప్రకటించారు. 'మరవబోకు..' కవితా శీర్షికతో హైదరాబాద్ కోకాపేటకు చెందిన రోహిణి వంజారి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని తెలిపారు. 'ఓటరు గెలుపు..' కవితా శీర్షికతో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన వై.శ్రీదేవీ ద్వితీయ బహుమతి, 'ఇక్కడ ఓట్లు అమ్ముడుబోవు' అనే శీర్షికతో నిజామాబాద్‌కు చెందిన బి.కళాగోపాల్ తృతీయ బహుమతిని సాధించారని పేర్కొన్నారు. వీరితో పాటు 'ఒక్కడిగా..' అనే శీర్షికతో వైకే.సంధ్యాశర్మ, 'నేను సైతం ఓటు వేస్తా..' కవితా శీర్షికతో కే.కవితాదేవి రాసిన కవితలకు ప్రోత్సాహక బహుమతులు అందుకుటుంన్నట్లు వివరించారు. విజేతలకు నరసం అధ్యక్షురాలు చిన్నలక్ష్మి కళావతి, ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ,ఉపాధ్యక్షులు చివుకుల శ్రీలక్ష్మి, దండెబోయిన పార్వతి, సింహాద్రి జ్యోతిర్మయి మరో ప్రకటనలో అభినందనలు తెలిపారు.

ఇఫ్తార్ విందులో వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు వైసీపీ శ్రేణులు ఇఫ్తార్ విందు వెంట్రప్రగడ, లక్ష్మీపురం మసీదులలో ఎంపీపీ గోగం సురేష్ పామర్రు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఆశయముతో ముస్లిం సోదరులు రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపట్టిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదేశానుసారంగా ఇఫ్తార్ విందును అందించినట్లు ఎంపీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపీటీసీ చదలవాడ పద్మజ, మాజీ ఎంపీటీసీ కుమ్మరి రాజేష్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు మూల్పూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): పోలీస్ కమిషనరేట్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ కాంతి రాణా సోమవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. నగరంలోని ఏ-కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీపీలు, అధిరాజ్ సింగ్ రాణా, కే.శ్రీనివాసరావు, టీ. హరికృష్ణ, కె.చక్రవర్తి, ఏబీటీఎస్ ఉదయ రాణి, బి.రామకృష్ణ, ఏడీసీపీలు టీ.కనకరాజు, కృష్ణమూర్తి నాయుడు, డీ. ప్రసాద్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతి రాణా మాట్లాడుతూ సర్వమత సమ్మేళం భారత దేశ విశిష్టత అన్నారు. ముస్లీం సోదరులకు ఇస్టార్ విందు అందించడం మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముందుగా ప్రార్ధన (నమాజ్) నిర్వహించి, ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, సీఐలు, సిబ్బంది ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సా॥ 6:27
సహారి : బుధవారం ఉ॥ 4:38

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

తమ్మిన పోతరాజు స్ఫూర్తితో
కోటేశ్వరరావు గెలుపునకు కృషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): నీతి, నిజాయి తీలకు నిలువుటద్దం అమరజీవి, తమ్మిన పోతరాజు అని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా తమ్మిన పోతరాజు తుది వరకు పనిచేశారని తెలిపారు. తమ్మిన పోతరాజు స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజ కవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించుకోవా ల్సిన అవసరం ఉందని, అదే ఆయనకు సరైన నివాళి అని చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తమ్మిన పోతరాజు 42వ వర్ధంతి కార్యక్రమం సోమవారం వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో నిర్వహించారు. పోతరాజు చిత్రపటానికి దోనే పూడి శంకర్, జి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ తమ్మిన పోతరాజు కూలి సంఘాలు, కార్మి సంఘాలు ఏర్పాటు చేసి పాతబస్తీ, వన్‌టౌన్‌లో అంటరానితనం, అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. ప్రతి డివిజనులో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి యువతను చైతన్యవంతులను చేయడంతోపాటు సాంస్కృతిక పునరుజ్జీవనానికి పాటుపడ్డారని తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పోతరాజు కృషి వల్లే పాతబస్తీ, కొండ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని వివరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కనీసం సొంత ఇల్లు కూడా లేని నిస్వార్థ నాయకుడు పోతరాజు అని కొనియాడారు. నేడు రాజకీయాలు కుబేరులతో నిండిపోయాయని, ఈ తరుణం లో పేదల కోసం పోతరాజు వంటివారి స్ఫూర్తితో పనిచేసే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. సీపీఐ అభ్యర్థి, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పోతరాజు మరణించి 42 సంవత్సరాలు అయినా ఆయన అందించిన స్ఫూర్తి, అందించిన ఎర్రజెండా ఎప్పుడు తమను పేదల పక్షాన పోరాటానికి మార్గం చూపుతూనే ఉంటాయని తెలిపారు. కమ్యూనిస్టుల వల్లే అభివృద్ధి, ప్రజల మధ్య ఐక్యత సాధ్యమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన తమ్మిన పోతరాజు నిరూపించారని చెప్పారు. అటువంటి మహనీయుడు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అయిన తనను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, పంచ దార్ల దుర్గాంబ, కొట్టు రమణా రావు, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివ రావు, తూనం వీరయ్య,మాజీ కార్పొరేటర్ కొరగంజి దుర్గాంబ, పగడికత్తుల రాము, మురిగేశన్ రాము, ముఠాకార్మిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి తిరుపతయ్య, తిప్పా బత్తుల వేంకటేశ్వరరావు,చ్. మారుతి డీ. రమణమ్మ, చింతాడ పార్వతి, బంకా ఝాన్సీ, అండిమాని నాగమణి, కొట్టు విజయ లక్ష్మి ఏఐవైఎఫ్ నగర నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎంసీఎంసీ కార్యకలాపాలు

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువు పట్టు అయిన ఎన్నికలను స్వేచ్ఛా యుత, నిష్పక్షపాత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీ ఎంసీ) కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్ కార్యకలా పాలను సోమవారం కలెక్టర్ డిల్లీరావు పరిశీలించారు. రాజకీయ ప్రకటనలకు ఇచ్చే సర్టిఫికేషన్, వివిధ మాధ్య మాల్లో ప్రచురితమైన, ప్రసారమైన వార్తలు, కథనాలపై వచ్చే ఫిర్యాదుల పరిశీలన, పరిష్కారం తదితరాలకు సంబం ధించి కమిటీ చేపడుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. అదే విధంగా ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున వివిధ ఛానళ్లలో వస్తున్న వార్తలు, కథనాల పర్యవేక్షణకు చేసిన ఏర్పాట్లు పరిశీలించి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్ తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ట్రాన్స్‌జెండర్లు భాగస్వాములు కావాలి

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఒక ఆయుధం వంటివదని.. ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కును వినియోగిం చుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. మే 13న ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండర్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని ఐవీ పేలస్‌లో సోమవారం డీఆర్‌డీఏ, విజయవాడ నగరపాలక సంస్థ, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ ఓటర్లను జాగృతం చేసే కార్యక్రమం జరిగింది. అదే విధంగా ఓటు వివరాలు తెలుసుకునేందుకు, ఒకవేళ ఓటు లేకుంటే ఫారం-6 ద్వారా వెంటనే ఓటు నమోదు చేసుకునేందుకు, ఒకవేళ ఓటు వేరే చోట ఉంటే ఫారం-8 ద్వారా బదిలీ చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా వయసు ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, ఆధార్, ట్రాన్స్‌జెండర్ గుర్తింపు కార్డు తదితరాల సేవలు పొందేందుకు కూడా సిబ్బందితో కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, డీసీపీ అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ డీసీపీ, ఇన్‌ఛార్జ్ డీసీపీ (అడ్మిన్) ఎం.కృష్ణమూర్తి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సెబ్ అధికారుల మెరుపుదాడులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఎస్ఈబీ అధికారులు నాటుసారా తయారీ, విక్రయా లపై సోమవారం మెరుపు దాడులు చేశారు. మండ లంలోని వేమిరెడ్డిపల్లి తండా గ్రామంలో నిర్వహించిన ఈ దాడుల్లో సుమారు 200లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేయటంతోపాటు మరో 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సరిహద్దు గ్రామంగా ఉన్న ఈ ప్రాంతంలో మద్యం, నాటు సారా తరలింపుపై పటిష్టమైన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దాడుల్లో సెబ్ జిల్లా అదనపు ఎస్పీ కెవిఆర్‌కె.ప్రసాద్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో ఒక మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వరరావు భార్య పద్మ(25) సోమవారం ఇంటి వద్ద ఉరి వేసుకున్న స్థితిలో ఉండగా, గ్రామస్తులు గుర్తించారు. వెంకటేశ్వర రావు సోమవారం ఉదయం కూలీపనులకు వెళ్లగా, పద్మ తమ కుమార్తెతో ఇంటి వద్దనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమె ఎందుకు ఉరి వేసుకున్నారనే విషయమై స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. విస్సన్నపేట ఎస్ఐ రామకృష్ణ సంఘటనాస్థలికి చేరుకుని, విచారణ చేపట్టారు.

సిట్ కార్యాలయ ఘటనపై సమగ్ర విచారణ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): తాడేపల్లి సిట్ కార్యాలయంలో పత్రాలు తగలబెట్టిన ఘటనపై ఎన్నికల కమిషన్ సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలు వెల్లడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. పత్రాలు తగలబెట్టిన ఘటనపై సీఐడీ వివరణ అనుమానాలకు తావిస్తోందని తక్షణమే విచారణ చేసి వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని ఎన్నికల కమిషనర్ ను డిమాండ్ చేశారు.

వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-తుళ్లూరు: 40 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని బోరుపాలెం, అబ్బరాజుపాలెం, హరిశ్చంద్రపురం, మందడం గ్రామాల వాలంటీర్లు ఎంపీడీవో శివన్నారాయణను కలిసి రాజీ నామా విషయాన్ని తెలియజేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేశామని చెప్పారు. మండల పరిధిలో 270 మంది వాలంటీర్లు ఉన్నారు.

నగరంలో మార్వాడీ యూనివర్సిటీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: మార్వాడీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ డీన్ డాక్టర్ ఆర్ శ్రీధరన్ తెలిపారు. అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయని తమ యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు.ప్రింట్7నగ్ విజయవాడ లబ్బీపేటలోని హెూటల్ వివంత గేట్ వే సమీపంలో మార్వాడీ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ హెడ్ ఆఫీస్ ను నూతనంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యాలయాన్ని యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ డీన్ డాక్టర్ ఆర్ శ్రీధరన్, సౌత్ ఇండియా మార్కెటింగ్ ప్రతినిధి వెంకట వినయ్ చౌదరీ, ఆంధ్ర , తెలంగాణ ఇన్చార్జి ఎస్.మహేంద్ర నాయుడుతో కలసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు మంచి కోర్సులను అందించేందుకు ముందుకు వచ్చామని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో రాణించడానికి యూనివర్సిటీలో ఇచ్చే బోధనా మరియు స్కిల్స్ దోహదపడతాయన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల కన్నా అతి తక్కువ ఫీజు తో తమ కళాశాలలో విద్యార్థులు విద్యనభ్యసించ వచ్చని తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన కళాశాలలో యాభై నాలుగు దేశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించడం గమనార్హం.గతేడాది నాలుగు వందల యాభైకి పైగా కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించాయని వెల్లడించారు. గుజరాత్ లోని రాజ్ కోట్ లో ఉన్న తమ యూనివర్సిటీ దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులను నిర్లక్ష్యం చేసిన పాలకులను ఓడించండి

విశాలాంధ్ర-ఏ.కొండూరు: జిల్లాలో కిడ్నీ బాధితులను నిర్లక్ష్యం చేసి అనేక మంది చావుకు కారణమైన పాలకులను ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. చీమలపాడులో సోమవారం జరిగిన విస్సన్నపేట, ఏ.కొండూరు మండలాల సీపీఐ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీపీఐ విస్సన్నపేట మండల కార్యదర్శి త్యాగరాజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేయాల్సిన కర్తవ్యాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ బీజేపీతో అంటకాగే పార్టీలను ఓడించాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సంక్షేమ పథకాల ముసుగులో ఇదే అభివృద్ధి అని చెపుతున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించటం ద్వారా బీజేపీ, సంఘ్ పరివార్ శక్తుల ఆటకట్టించాలన్నారు. 400 లోక్‌సభ స్థానాలు ఇస్తే దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళతానని ప్రధాని మోదీ చెపుతున్నారని పేర్కొన్నారు. 400 స్థానాలు ఇస్తే మోదీ ఒక నియంతగా వ్యవహరించి రాజ్యాంగాన్ని మార్చే ప్రక్రియ ప్రారంభిస్తారని హెచ్చరించారు. సెక్యులర్ రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. రిజర్వేషన్లు ఉండవని, మైనార్టీలకు హక్కులు ఉండవని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కాలం చెల్లుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చటానికి సంఘ్ పరివార్ శక్తులు, ఏమాత్రం వెనుకాడబోవన్నారు. తద్వారా సెక్యులర్ పదాన్ని రాజ్యాంగం నుంచి తొలగించటానికి మోదీ వెనుకాడరని హెచ్చరించారు. ఇండియా కూటమిని గెలిపించటం ద్వారా సంఘ్ పరివార్ శక్తులకు అడ్డుకట్ట వేయొచ్చని వివరించారు. మోదీకి చంద్రబాబు, జగన్ బొమ్మ బొరుసుగా ఉన్నారని ఎటువైపు పడినా మోదీకే లాభం అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు చట్టాన్ని అమలు చేయించటం చేతగాని టీడీపీ, వైసీపీలకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహూల్ గాంధీ ప్రధానిగా తన మొదటి సంతకాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇచ్చే ఫైల్‌పై పెడతానని స్పష్టం చేశారని గుర్తు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి బలపర్చిన సీపీఐ అభ్యర్థిగా జి.కోటేశ్వరరావు పోటీ చేస్తున్నారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా శ్రేణులు కోటేశ్వరరావు విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19వ తేదిన విజయవాడలో నామినేషన్ వేసే సందర్భంగా జిల్లాను పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిలో ముందుందన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వమని కోరాలని సూచించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో బీజేపీ కూటమిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సీనియర్ నాయకులు తూము కృష్ణయ్య, తిరువూరు మండల కార్యదర్శి షేక్.నాగూల్ మీరా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఏ.కొండూరు మండల కార్యదర్శి మేకల దేవిడ్, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఏ.శివాజీ, సీనియర్ నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోతిన మహేష్ వైసీపీ కోవర్ట్ : శంకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జనసేనకు పోతిన మహేష్ రాజీనామాతో విజయవాడ నగరంలో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ విమర్శించారు. సోమవారం భవానిపురంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు తొలినుంచి పోతిన మహేష్ వైసిపి కోవర్టుగా వ్యవహరించాలని విమర్శించారు. పవన్ కళ్యాణ్ డబ్బులకు అమ్ముడుపోయాడని మహేష్ ఆరోపించడం పై బాడిత శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో కార్పొరేషన్ లో 64 డివిజన్ లలో ఒక్క డివిజన్ కూడా గెలిపించుకోలేని నువ్వు లీడర్ వా అంటూ మహేష్ ని ఎద్దేవాచేశారు. విజయవాడ నగరంలో జనసేన పార్టీని మహేశ్ నాశనం చేశాడని అన్నారు. మహేష్ పది రోజుల క్రితమే వైసీపీకి అమ్ముడుపోయాడని శంకర్ విమర్శించారు. పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మహేష్ కు లేదని ,మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదని శంకర్ హెచ్చరించారు. విజయవాడ పశ్చిమ లో కూటమి ఉమ్మడి అభ్యర్థి సుజనా చౌదరిని గెలిపిస్తామని శంకర్ సమావేశంలో ప్రకటించారు .జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత మహేష్ కు లేదన్నారు. ఈ అయిదేళ్ల కాలంలో జనసేన పార్టీనీ మహేష్ భ్రష్టు పట్టించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో జనసేనలోకి నాయకులు రాకుండా మహేష్ వ్యవహరించాడని విమర్శించారు. మహేష్ ఇతర పార్టీల వారితో బేరాలు కుదుర్చుకుని నేడు పార్టీకి రాజీనామా చేసేసాడని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చిన స్క్రిప్టును గత పది రోజులుగా మహేష్ వల్లే వేశాడని విమర్శించారు .మహేష్ రాజీనామా చేయడంతో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జనసేన నాయకులు అజయ్ వర్మ మాట్లాడుతూ పోతిన మహేష్ నగరంలో జనసేన కోసం ఏమాత్రం పనిచేయలేదని విమర్శించారు. కరోనా సమయంలో ఒకహాస్పిటల్ వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు. మహేష్ పెట్టే హింస భరించలేక పలువురు జనసేన నాయకులు వైసిపిలోకి వెళ్లారని తనను కూడా పలుమార్లు ఇబ్బంది పెట్టాడని విమర్శించారు. సమావేశంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ జనసేన నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు , ఆలమూరి సాంబశివరావు, మైలవరపు కొండల రావు, టీ .మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యంతో త్వరితగతిన ఉపశమనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హోమియో వైద్యంలో వ్యాధి నయమవుటకు ఎక్కువ సమయం పడుతుందన్న అపోహలు ఉన్నాయని, కానీ అది వాస్తవం కాదని, హోమియో వైద్యం త్వరితగతిన ఉపశమనం కలుగుతుందని ప్రముఖ సీనియర్ హోమి యో వైద్య నిపుణులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు తెలిపారు. హోమియో వైద్యం వలన మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్య సభలో డాక్టర్ ఆయన మాట్లాడారు. హోమియో వైద్యం పట్ల అవగా హన సంస్థ సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పిం చారు. జర్మనీలోని అలోపతిలో మాస్టర్ పట్టాను పొందిన హనిమన్ హోమియో వైద్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఆయన జన్మదినం రోజు ఏప్రిల్-10న హోమియో వైద్యులందరూ పండుగగా జరుపుకుంటారన్నారు. ఆయన జీవితాన్ని త్యాగం చేసి మరీ ఈ హోమియో వైద్యాన్ని ప్రపంచానికి అందిం చాలనే ఉద్దేశ్యంతో చాలా కృషి చేసినట్లు తెలిపారు. హోమియో వైద్యంలో తీసుకుని ఔషధం చాలా తక్కువ పవర్ ఉపయోగించడం వల్ల వ్యాధిగ్రస్తులకు దుష్పరి ణామాలు లేకుండా స్వస్థత చేకూర్చడంలో సహాయ కారిగా ఉపయోగపడుతుందని చెప్పారు. హోమియో వైద్య విధానంలో రోగాన్ని మూలం నుంచి తెలుసుకుని దాని పూర్తి నిర్మూలనకు వైద్యం ఇవ్వబడటం జరుగు తుందని, ఇది తక్కువ ఖర్చుతో.. సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం చేయగలిగే పద్ధతి అని వెల్లడించారు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలకు అలోపతి మంచి పరిష్కారం అయినప్పటికీ చాలా అనారోగ్య సమస్యలకు హోమియోలో చక్కటి పరిష్కారం దొరుకుతుందన్నారు. హోమియోలో చర్మ వ్యాధులకు..స్త్రీ సంబంధిత వ్యాధులకు..మానసిక వ్యాధులకు అద్భుత పరిష్కారాలు దొరుకుతాయని డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, సాయిరాం, చంద్రశేఖర్, కోటేశ్వరరావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలు గద్దె దించడానికి ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రం లోని వైసీపీ ప్రభుత్వాల దుష్ట విధానాల వలన విజయవాడ నగర ప్రజల ఆర్థిక స్థితిగతులు దిగజారిపోయాయని, ఆ పార్టీలను గద్దె దించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు అన్నారు. సోమవారం విజయవాడ 31వ డివిజన్ శ్రీనగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, కాలువకట్ట తదితర ప్రాంతాల్లో జరిగిన మార్పు కోసం సీపీఎం పాదయాత్ర, ఇంటింటి ప్రచారంలో బాబూరావు, ఇతర సీపీఎం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ...రాజధాని అమరావతిని మోదీ, జగన్ చిన్నాభిన్నం చేశారని, విజయవాడ నగరాన్ని అధోగతి పాలు చేశారని ధ్వజమెత్తారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు దెబ్బ తిన్నారన్నారు. రైల్వే కూడలి అయినా విజయవాడలో రైల్వే స్టేషన్‌ను 99 సంవత్సరాలు లీజు పేరుతో తెగ నమ్ముతున్నారని మండిపడ్డారు. రైల్వే ఉద్యోగుల సంఖ్యను కుదించారన్నారు. డీమార్ట్, రిలయన్స్ తదితర బడా కార్పొరేట్ కంపెనీలను ప్రోత్సహించి వ్యాపార రంగాన్ని దెబ్బతీశారని, చిన్నా మధ్యతరగతి వ్యాపారులు కుదేలయిపోయారని చెప్పారు. రాష్ట్రాన్ని వంచించిన బీజేపీతో టీడీపీ జతకట్టడం ఆత్మహత్యా సదృశ్యం అన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా బీజేపీ, వైసీపీలపై పోరాడుతున్న సీపీఎం, కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలని కోరారు. శాసనసభలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలని ఘంటాపదంగా చెప్పారు. నగరంలో భవన నిర్మాణం రంగం స్తంభించిందని, కార్మికులకు ఉపాధి దెబ్బతిందని, రవాణా రంగం అస్తవ్యస్తమయై ఆటోనగర్ బోసిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టిందన్నారు. విజయవాడ సెంటర్ నియోజకవర్గంలో సీపీఎంకు ఓటు వేయాలని కోరారు. ఈ పాదయాత్రలో సీపీఎం నేతలు బి.రమణరావు, టి. ప్రవీణ్, శ్రీనివాస్, మోతి, నాగరాజు,కళ్యాణ్, సుప్రజ, శివ, ఏ.వెంకటేశ్వరరావు,పీరు తదితరులు పాల్గొన్నారు.

విజయశ్రీ సంస్థ పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కార్యదర్శి బందారు నరసింహారావు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై పలు రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు అవార్డులు, పురస్కారాలు అందజేశారు. సాహితీ విరాణ్మూర్తి, భాషా భీష్ముడు, జ్ఞానపీఠ అవార్డు స్వీకర్త విశ్వనాథ సత్యనారాయణ పేరిట పురస్కారాన్ని, శ్రీకృష్ణదేవరాయలు అవార్డును, బసవన్న పురస్కారములు, కళా సేవా, ఉగాది పురస్కారములను దాదాపు 58 మందికి ఆహూతుల హర్షధ్వానాల మధ్య ప్రదానం చేశారు. సమాజంలో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని రెండు దశాబ్దాలకు పైబడి ఉచిత యోగా శిక్షణ తరగతులను కొనసాగిస్తూ 2017 లో విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థను స్థాపించి ఆధ్యాత్మిక, ధార్మిక, సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలందిస్తూ వస్తున్నారు. ఆ క్రమంలో పలు రంగాలలో కీర్తి గడించిన వారిని, విశిష్ట సేవలందిస్తున్న వారిని, వర్ధమానులకు వేదిక కల్పించి ప్రోత్సహిస్తూ వారికి పలు బహుమతులు, అవార్డులు, పురస్కారాలు అందిస్తూ వస్తున్నారు. వేదికపై పురస్కారాలు, సత్కారాలు అందుకున్న వారిలో ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఎస్ సి సుమన, డాక్టర్ గుంటి పిచ్చియ్య, డాక్టర్ నంబూరి మారుతి మాధవరాజు, నాట్యాచారిణి మధురిమ, దర్శకులు, నటులు గాది నాగభూషణం, మద్దెల శ్యాంప్రసాద్, ఆత్మకూరు కొండయ్య, దేవిడ్ రాజు, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బి వి వీరభద్రరావు, విశ్రాంత ఉద్యోగి వెంకాయమ్మ, తదితరులు ఉన్నారు.

వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: నందిగామలోని టిడిపి కార్యాల యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే తంగరాల సౌమ్య టిడిపి కార్యకర్తల తో సమన్వయ కమిటీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి అరాచక పరిపాలనను ప్రజలు ఎవ్వరూ కోరుకోవడం లేదు భవిష్యత్తులో విధ్వంసకర పాలన రాకుండా ఉండటమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. అమరావతి అభివృద్ధి చెందితే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి వ్యాపారస్తు లకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుంది పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 6 వేల పెన్షన్ అందజేస్తాము భూ హక్కు చట్టం వస్తే మన ఆస్తులకు భద్రత ఉండదు ఈ చట్టం చాలా ప్రమాదకర మైనది వైసీపీ ప్రభుత్వమే వస్తే భవిష్యత్తు అంధకారమేమూడు రాజధానులకు మద్దతు ఎందుకు పలకలేదని మొండితోక బ్రదర్స్ ఏ విధంగా దాడి చేశారో అందరం చూశాం. మొండితోక బ్రదర్స్ ప్రజలను మభ్యపెడుతున్నారు. మౌలిక సదుపాయాలు చేసి 2వేల ఇళ్లను పేదలకు ఇవ్వచ్చు వాటిని భ్రష్ట పట్టించారు నందిగామ ప్రజలు మాయ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు ఓటు అనే ఆయుధంతో ఖచ్చితంగా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక విజ్ఞాన్ హై స్కూల్ లో వేడుకలు జరిగాయి . ముఖ్య అతిథిగా హాజరైన సామినేని విమలాబాను ఫౌండేషన్ చైర్మన్ మరియు శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి విమలాబాను మాట్లాడుతూ అమ్మ నేర్పిన కమ్మనైన తెలుగును , సంస్కృతి సాంప్రదాయాలను మనందరం ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు . ఉగాది రోజున చేసే షడ్రుచుల పచ్చడి మానవ జీవితాలలో కష్ట సుఖాలకు , ఎత్తు పల్లాలకు తార్కాణంగా భావించి , వాటిని అధిగమించి జీవితంలో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు . తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా , ఉగాదికి ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడి , గణపతి , లక్ష్మీదేవి పూజ , మామిడి తోరణాలు , పాఠశాల వాతావరణం పండుగను తలపించింది.స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ తెలుగు పండుగల యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేయాలని అన్ని మతాలకు సంబందించిన ప్రతి పండుగను తమ పాఠశాలలో ఎంతో ఘనంగా జరుపుతామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఐ ఐ టి ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మెమెంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి కళాశాల కరస్పాండెంట్ పద్మ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public is hereby informed that my clients **Gutta Satyanarayana Vara Prasad, S/O Anjaneya Chowdary** and his wife Gutta Padmaja both R/o Flat No. 204, GVS Heights, P&T Colony, Indranayak Nagar, Ajithsingh Nagar, Vijayawada (Urban). NTR District, Ap.-520015 have severed/terminated all relations with their son and daughter in law **Vegunta Venkata Satya Laxmi Sindhura** R/O Address **D/o Vegunta Naga Prabhakar rao,** Rudra Arcade, 1 floor, SBI Colony, Vamsi Nagar, near Vikasitha School, Kanuru, Penamaluru (Rural), Vijayawada, NTR District, Andhra Pradesh, 520007, due to their Misconduct and Misbehavior with us. Both of my above named clients have also disowned/ Debarred their said son from all their movable and immovable properties. If anybody deals with the aforesaid debarred persons that shall be his/her own risk and cost and my clients will not be responsible for the same in any manner from the present day and upcoming future.

Burla chandra Sekhar, Advocate
en.rl. No. AP/178/2022

ఆహార విభాగంలో విజయవాడ రెస్టారెంట్లకి స్విగ్గీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలోని ప్రముఖ ఆన్ డిమాండ్ కన్వీనియెన్స్ ప్లాట్‌ఫారమ్ అయిన స్విగ్గీ, విజయవాడ కోసం తన ప్రారంభ స్విగ్గీ రెస్టారెంట్ అవార్డ్స్ 2024 విజేతలను ప్రకటించింది. నగర వినియోగదారుల నుండి 29 వేల ఓట్లతో 11 కేటగిరీలలో వారి ప్రాధాన్యతలను వ్యక్తం చేయడంతో, విజయవాడకి చెందిన వివిధ రెస్టారెంట్లు స్విగ్గీ అవార్డులు సాధించాయని ఆ సంస్థ ఫుడ్ విభాగ ప్రతినిధి రోహిత్ కపూర్ చెప్పారు. వివిధ రకాల వంటకాలైన బిర్యానీ, పిజ్జా, బర్గర్ ఐస్‌క్రీమ్‌లతో సహా ఇతర విభాగాల్లో మొత్తం 29,245 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. విజయవాడలోని బెంగుళూరు భవన్ సాఫ్ట్, స్పాంజి ఇడ్లీ టాప్ పిక్స్‌లో అత్యధిక ఆర్డర్‌లను అందుకుందన్నారు. డొమినోస్ పిజ్జాలు కూడా ప్రముఖ ఎంపికగా నిలిచాయని, ఆర్‌ఆర్ దర్బార్ సుగంధ బిర్యానీలు బర్గర్ కింగ్ యొక్క రుచికరమైన బర్గర్‌లు నగరంలోని ఆహార ప్రియులు ఆదరిస్తున్నట్టు స్విగ్గీ నివేదిక తెలిపిందన్నారు. 9,400 మంది ఉత్సాహభరితమైన వినియోగదారులచే ఓటు వేయబడిన ఈ అవార్డులు కేవలం రెస్టారెంట్‌లకే కాకుండా, విజయవాడ శక్తివంతమైన ఆహార సంస్కృతిని కూడా జరుపుకుంటాయన్నారు. బిర్యానీ విభాగంలో ఆర్‌ఆర్ దర్బార్, ఆర్‌ఆర్ జాయింట్స్, సిల్వర్ దమ్ బిర్యానీ ఒరిజినల్, పిజ్జా విభాగంలో డొమినోస్ పిజ్జా, పిజ్జా హట్, లా పినోజ్ పిజ్జా, బర్గర్ విభాగంలో మెక్‌డొనాల్డ్స్, బర్గర్ కింగ్ ఆంధ్ర ఫుడ్ విభాగంలో దర్బార్, బెంగుళూరు భవన్ ఐస్‌క్రీమ్‌ల విభాగంలో ఫ్రోజెన్ బాటిల్ మిల్క్‌షేక్‌లు, ఐబాకో, క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్‌లు ఫుడ్ డెలివరీ కోసం టాప్ కేటగిరీలలో స్విగ్గీ రెస్టారెంట్ అవార్డ్స్ 2024లో విజేతలుగా నిలిచాయని వివరించారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు : ఉప్పాల

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం నుంచి సుమారు 50మంది జనసేన కార్యకర్తలు మరియు యువ నాయకులు పెడన నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము నాయకత్వానికి ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కేవలం ముఖ్య మంత్రి వైఎస్ జగన్ తో మరియు పెడన నియోజకవర్గ అభివృద్ధి రాము తోనే సాధ్యమని నమ్ముతూ రాము సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము వారందరికీ పార్టీ కండవాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి,పార్టీని బలోపేతం చేసేందుకు మీరందరూ శాయశక్తులా కృషి చేయాలని కోరారు.

ప్రజలు ఓటుతో జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి : కాగిత

విశాలాంధ్ర-పెడన: రానున్న ఎన్నికల్లో ప్రజల ఓటు తో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పి వ్యవస్థలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పెడన నియోజకవర్గం జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం 9వ వార్డులోని మొగ్గయ్య కాలనీ, అంబేద్కర్ కాలనీ, తోటమూల ప్రాంతాలలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావులతోకృష్ణ ప్రసాద్ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం లో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాలా.సుబ్బారావుకి చెందిన మూడు ఎకరాల భూమి వైసిపి పార్టీకి చెందిన నాయకులు లాక్కోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కమ్మగంటి వెంకటేశ్వరరావు,తమ్మా.భీమయ్య, వేలికట్ల ప్రసాద్, పరసా జితేంద్ర, సేనాపతి అజయ్ కుమార్,వరుదు.రాము, బట్ట శంకర్రావు, ఉమ్మిటి మల్లేశ్వరరావు, బొడ్డు దీక్షా నందుడు,పరసా.సూర్యనారాయణ, బొడ్డు బాబురావు, మేడక. కిషోర్,జనసేన నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ మట్టా.పావని,కూ నపు రెడ్డి రంగయ్య నాయుడు, చీర్ల. నవీన్ తదితరులు పాల్గొన్నారు

బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ పాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర భగవాన్‌కు సోమవారంతో వచ్చిన అమావాస్య రోజున స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి నిర్వహించారు. ఈ అమావాస్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని సోమావతి అమావాస్య అని పిలుస్తారని ఈ రోజున ఉపవాసం చేసి రావిచెట్టుకు 108 ప్రదక్షణలు చేస్తే జాతకంలో ఉండే సకల దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అమావాస్య సోమవారంతో కలిసి రావడం బహుపుణ్య మహోదయ కాలం. ఈశ్వరార్చన బహు పుణ్య ప్రధానం అని శివునికి సోమవారం అంటే చాలా ఇష్టం అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అమావాస్య నాడు శివున్ని పూజిస్తే కూడా విశేష ఫలితం లభిస్తుందని మన పూర్వీకులు చెబుతుంటారు. ఇక సోమవారం, అమావాస్య కలిసి వచ్చే రోజు శివారాధనకు ఒక విశిష్ఠమైన రోజు. ఆరోజు వెనుక ఒక కథ ఉందని, ఆ రోజున ఏం చేయాలో పెద్ద లు చెబుతూ ఉంటారు. అటువంటి రోజున దివిసీమ నుండి కాక, సుదీర్ఘ ప్రాంతాల పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, నాగేంద్రస్వామి వార్లకు పూజలు నిర్వహించి బాలశివశంకర్ భగవాన్‌ను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సంపూర్ణ సహకారం అందించి విజయం అందిస్తాం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన, టిడిపి, బిజెపి పొత్తు నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో సంపూర్ణ సహకారం అందించి విజయం అందిస్తామని బిజెపి జాతీయ నాయకురాలు భోగాది రమాదేవి స్పష్టం చేశారు. అవనిగడ్డలో సోమవారం జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌ను రమాదేవితో పాటు నియోజకవర్గ బిజెపి నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బిజెపి మద్దతుతో పొత్తు నేపథ్యంలో ఖచ్చితంగా సూపర్ మేజారిటీతో బుద్ధప్రసాద్‌ను గెలిపిస్తామని ఆమె ప్రకటించారు. భవిష్యత్తులో తాము పార్టీ నాయకులకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అందకారంగా తయారైన ఆంధ్రప్రదేశ్‌లో వెలుగులు నింపడానికి మాత్రమే జనసేన, బిజెపి, తెలుగుదేశంలు కూటమిగా ఏర్పడ్డాయని, పదవుల కోసం కాకుండా కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి నాయకులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రజలు స్వతంత్రాన్ని కోల్పోయారని వాక్ స్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా తిరిగే స్వాతంత్ర్యం వంటివి ప్రజలకు దక్కకుండా చేసిందన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేదింపులకు గురి చేశారని స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారు కూడా ఈ విధంగా ప్రవర్తించలేదని, ఇలా ప్రవర్తించి ఉంటే మనకు స్వాతంత్ర్యం వచ్చి ఉండేది కాదన్నారు. బ్రిటిష్ వారు ప్రజలకు స్వేచ్ఛని ఇస్తే వైసిపి నేతలు ఆ స్వేచ్ఛను పూర్తిగా రించారన్నారు. జనసే, బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజాసంక్షేమానికి కృషి చేస్తామని నియోజకవర్గంలో కాలువ చివరి భూములకు ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యక్తులకు స్వేచ్ఛను ఇచ్చి వారి భయానిక వాతావరణం నుండి బయటపడేలా చేస్తామన్నారు. యువతకు భవిత కల్పించేలా కూటమి పనిచేస్తుందని రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిని, తనను అఖండ మేజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఎన్ రాజేంద్రనాథ్, నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి, జిల్లా నాయకులు కొండవీటి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దొండపాటి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు వల్లభనేని భిక్షం, సీనియర్ నాయకులు దేసు మోహన్, లతామోహన్, నియోజకవర్గంలోని 6 మండల పార్టీ అధ్యక్షులు బచ్చు విజయలక్ష్మీ, కన్నా వెంకటేశ్వరరావు, వడుగు నాగబాబు, పిండి శివ సుబ్రహ్మణ్యం, వడుగు పున్నారావు, భాస్కరరావు, ఉపేంద్ర, పేర్ని బాబురావు లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై చర్చ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి, ఎం.పి వల్లభనేని బాలశౌరిని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జివి నగరాయులు బిజెపి సీనియర్ నాయకులు భోగాధి చంద్రశేఖర్‌లు మర్యాదపూర్వకంగా కలిసారు. సోమవారం బాలశౌరి విజయవాడ కార్యాలయంలో కలిసి మద్దతు పలికి నియోజకవర్గ స్థితిగతులపై చర్చించారు. ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని బాలశౌరి సూచించారు. ఈ కార్యక్రమంలో కోట సత్యనారాయణ, కామిశెట్టి రత్తయ్యలతో పాటు పలువురు పాల్గొన్నరు.

కూటమి అభ్యర్థులు టూరిస్టులు

- ఎన్నికల తర్వాత విజయవాడలో కనిపించరు
- సుజనా చౌదరి కేంద్ర మంత్రిగా ఉన్నా విజయవాడకు చేసింది శూన్యం : ఎంపీ కేశినేని నాని ఫైర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి తరఫున విజయవాడ ఎంపీగా, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇద్దరు కూడా పొలిటికల్ టూరిస్టులు అని ఎంపీ, వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) విమర్శించారు. ఎన్నికల అనంతరం వారిద్దరూ విజయవాడలో కనిపించరని చెప్పారు. వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలిసి కేశినేని నాని సోమవారం 37వ డివిజనులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్ చేసిన మంచి గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి తరఫున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇద్దరూ మోసగాళ్లని మండిపడ్డారు. సుజనా చౌదరి 12 ఏళ్లు రాజ్యసభ సభ్యుడిగా, మూడేళ్లు కేంద్రమంత్రిగా ఉన్నా కూడా విజయవాడకు, రాష్ట్రానికి చేసిందేమీ లేదని చెప్పారు.

ఆయన వ్యవహారాలు చక్కబెట్టుకోవడానికి చంద్రబాబుకు బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి కేశినేని నాని బ్రాండ్ వాడుకుని కేశినేని డెవలపర్స్ అనే పేరుతో వందల మందిని మోసం చేశాడని విమర్శించారు. నకిలీ ఎంపీ స్టిక్కర్లు వేసుకుని హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దందా నడిపాడని తెలిపారు. ఆయన వందలాది మంది పేదల భూములు తీసుకుని మోసం చేయడంతో కేశినేని డెవలపర్స్ అనే సంస్థపై రియల్ ఎస్టేట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ భారీ జరిమానా కూడా విధించినట్లు మీడియాలో కూడా వచ్చిందని వివరించారు. తనపై చిన్న మచ్చ కూడా లేదని నాని స్పష్టం చేశారు. తన ఆస్తులను అమ్ముకుని నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని, ఎక్కడా అవినీతికి పాల్పడలేదని కేశినేని నాని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో స్థానికుడైన ఆసిఫ్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ నాన్ లోకల్ పెత్తందారులను పశ్చిమ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని తెలిపారు. ప్రతి గడపలోనూ సీఎం వైఎస్ జగన్ చేసిన మంచి గురించి తమకంటే వారే ఎక్కువగా చెబుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడం ఖాయమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యూజీ-పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం అడ్మిషన్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్టు వారిచే నిర్వహింపబడుతున్న చంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వమహావిద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ) కాంచీపురంలో 2024-25వ సంవత్సరానికి ఇంజనీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్మెంటు ఇతర యూజీ -పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గుళ్లపల్లి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం సత్యనారాయణపురంలోని కంచి కామకోటి వారి సాంప్రదాయ కళాశాల ప్రాంగణంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో కంచి కామకోటి ఆచార్యుల ఆశీర్వాదంతో భావి భారత పౌరులను తీర్చిదిద్దే విధంగా వ్యక్తిగత శ్రద్ధ, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతున్నదన్నారు.ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్‌షిప్ సౌకర్యాలు ఉన్నాయన్నారు.శాకాహారభోజనం, జిమ్, ఆధునిక క్రీడాస్థలం, చక్కని హాస్టల్ వసతి సౌకర్యాలు, ప్లేస్మెంట్స్ ,అధునాతన పరిశోధనశాలతో పాటు యోగా, ఆయుర్వేదం,భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు చెందిన పలు అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ లపిల్లలు కోసం ప్రత్యేక రాయితీ ఏర్పాటు చేసినట్లు వివరించారు.అంతేకాకుండా తెలుగు రాష్ట్రాలలో వేదం/స్మార్తము/ఆగమము చదువుకునే బ్రాహ్మణ విద్యార్థినీ/విద్యార్థులకుపై వైదిక విద్యతోపాటుగా ఆంగ్ల విద్య/సాంప్రదాయ విద్య అనగా 6 వ తరగతి నుండి 10 వరకు,ఇంటర్మీడియట్ కూడా ఉచితంగా బోధించే ఇంటీగ్రేటెడ్ పాఠశాలలు కళాశాలలు కూడా నిర్వహిస్తున్నామని, ఈ విద్యా సంస్థలలో ఉచిత హాస్టల్ ఉచిత విద్య కల్పిస్తున్నామని తెలిపారు.ఇతర వివరాలకు కోసం 9629032323, 9629001144,8098001630,9912626900 ఙఙఙ. ఞఖఅవ్వ్రఋఋఅఋఋ. ఖఞ.ఋఅ సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో కామకోటి పీఠం చీఫ్ కో-ఆర్డినేటర్ యామిజాల నరసింహమూర్తి,సాంప్రదాయ కాలేజీ ప్రిన్సిపల్ పద్మావతి,శారదా కాలేజ్ కార్యదర్శి రామ నారాయణ,ఎస్.నాగేశ్వరరావు అడవి కేశవరావు, కంచి విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ డీన్ ప్రొఫెసర్ కె.వెంకటరమణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దండిభొట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

17న శామ్‌సంగ్ తాజా శ్రేణి ఏఐ టీవీల ఆవిష్కరణ

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్): శామ్సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన తాజా శ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-పవర్డ్ టెలివిజన్‌లను ఈనెల 17న ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఏఐ టెలివిజన్‌ల యొక్క రాబోయే ఆవిష్కరణ ఈ సంవత్సరం ప్రారంభంలో శామ్సంగ్ యొక్క ముఖ్యమైన ఏఐ సంబంధిత ప్రకటనలను అనుసరించింది. శామ్సంగ్ యొక్క నియో క్యూఎల్‌ఈడీ 8కె సిరీస్, నియో క్యూఎల్‌ఈడీ 4కె సిరీస్, ఓఎల్‌ఈడీ సిరీస్‌లు అన్నీ ఈ సంవత్సరం ఏఐ పవర్డ్‌గా ఉంటాయని భావిస్తున్నారు. శామ్సంగ్ భారతదేశంలో తన కొత్త లైనప్ ఏఐ టీవీలను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వినియోగదారుల కోసం ముందస్తు ఆర్డర్‌లను ప్రారంభించింది.

ఇఫ్తార్ విందులో ఉపసర్పంచ్ సురేష్ బాబు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు సోమవారం ముస్లీం సోదరులకు తన కార్యాలయం వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ విచ్చేసి ఇఫ్తార్ విందు ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. రంజాన్ మాసం లో ప్రతి ఒక్కరు దైవం అనుసరించిన మార్గం లో నడవాలని క్రమశిక్షణ దాతృత్వం ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకగా ముస్లీంలు రంజాన్ మాసాన్ని పవిత్రంగా భావించి ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లీం సోదరులకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ముస్లిం లకు ఎంతో చేసారని, తండ్రి బాటలోనే తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లీం లకు ఏ ప్రభుత్వం చేయని ఎన్నో పథకాలు ఇవ్వడ మే కాకుండా ప్రభుత్వం లో వారికి సముచిత స్థానం కల్పించారు.ఆయన బాటలో నే నడుస్తూ నందిగామ నియోజకవర్గంలో ఎంపిపి గా,మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా మండల పరిషత్ లో ఎక్స్ అసోసియేషన్ సభ్యులు గా సర్పంచ్ గా వివిధ హెూదాల్లో ఎన్నో పదవులు ఇవ్వడం జరిగిందని. ఒక వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే ముస్లీంలు పలు సంక్షేమ పథకాలు అంద జేయడం జరిగిందని గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులను చేసి చూపించిన ముస్లీం లకు నేను ఉన్నానని భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజు రమణి, ఎంపిటిసి సభ్యులు మాడుగుల మధు, మార్కెటింగ్ యార్డ్ వైఎస్ చైర్మన్ మాడుగుల శంకర్, షేక్ రజీమ్, అనుమాల వాసు, షేక్ రఫీ, షేక్ తుల్లా, షేక్ షాపతుల్ల, మస్తాన్, గ్రంధి ఆదిత్య, లగడపాటి నాగేశ్వరరావు, పొన్నపల్లి శ్రీనివాసరావు, యర్రంశెట్టి బాలయ్య, దాదె బుచ్చిబాబు,బడేటి మల్లీ తదితరులు పాల్గొన్నారు.

క్రోధం లేని చోట ఖేదం ఉండదు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : క్రోధం దరి చేరకుండా చూసుకుంటే ఖేదం కలగకుండా నివారించుకోవచ్చునని, దైవారాధన, ధర్మారాధనలు ఉంటే గ్రహదోష నివారణ జరుగుతుందని ఆధ్యాత్మిక, ధార్మికవేత్త డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త అన్నారు. కళామంజరి సాంస్కృతిక సంస్థ, సి ఆర్ ఎం రావు(ఆకాశవాణి) కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘంటసాల సంగీత కళాశాలలోని వేదికపై శ్రీ క్రోధి నామ వత్సర ఉగాది వేడుకలు జరిగాయి. వేదికపై వివిధ రంగాల ప్రముఖులకు కళా మంజరి విశిష్ట రత్న పురస్కారములను ప్రదానం చేశారు. పురస్కారాల ప్రదాన సభ కార్యక్రమానికి కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి జ్యోతి ప్రకాశం చేయగా వేముల హజరత్తయ్య గుప్తా సభాధ్యక్షుడిగా మాట్లాడుతూ అరిషడ్వర్గాలను విడనాడితే లౌక్యానికి తావుండదని కలహాలు ఉండవని కలకాలం సుఖం, సంతోషంతో జీవించవచ్చన్నారు. వ్యక్తిగత శీలత జాతీయ శీలతను కాపాడగలదని అటువంటి మహెూన్నత వ్యక్తిత్వంతో శాంతి సౌఖ్యాలు, సుహృద్భావ వాతావరణం వెల్లివిరుస్తుందన్నారు. వేదికపై వీణా వాదనం, కూచిపూడి నృత్యాంశాల ప్రదర్శనలు, శ్రీకృష్ణరాయబారం లోని శయన ఘట్టం వంటి కళా ప్రదర్శనలు జన రంజకంగా సాగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దం ప్రియాంక తదితరులు ఉన్నారు.

ప్రైడ్ ఆఫ్ ఇండియన్ ఎడ్యుకేషన్ అవార్డు

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : దేశంలోనే ప్రఖ్యాత అడ్మిషన్స్ ఆరో సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి,ఎన్ఐటి సీట్ల సాధనలో ముందుండే ప్రఖ్యాత విద్యాసంస్థలకు ఇచ్చే ప్రైడ్ అవార్డుకు నందిగామ చైతన్య ఐఐటి అకాడమీ ఎంపికైందని కళాశాల చైర్మన్ అమరనేని కార్తీక్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆదివారం రాత్రి విజయవాడలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అడ్మిషన్స్ ఆరో సంస్థ డైరెక్టర్ చేతుల మీదుగా (పి ఐ ఈ) ఈ అవార్డు అందుకోవడం జరిగిందని సంస్థ డైరెక్టర్ కార్తీక్ అందుకున్నట్లు తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ నందిగామ లోనే కాకుండా రాష్ట్రస్థాయి లోనే ఎన్ఐటి ఐఐటి సీట్ల సాధనలో చైతన్య ఐఐటి అకాడమీ ముందు వరుసలో ఉందని, ఎన్నో గణాంకాల ఆధారంగా చైతన్య ఐఐటి అకాడమీని ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలియజేశారు. అవార్డు గ్రహీత కార్తీక్ అమరనేని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి అయిన నందిగామలో ఐఐటి, ఎన్ఐటి,నీట్ సీట్ల సాధన కొరకు ప్రారంభించ బడిన చైతన్య ఐఐటి నీట్ అకాడమీ ఈ ప్రఖ్యాత అవార్డుని గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని దీనికి ప్రధాన కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకం వారి పూర్తి సహాయ సహకారాలే కారణమని అలాగే విద్యార్థుల కఠోర శ్రమ అధ్యాపక బృందం యొక్క సమిష్టి కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఇంతకన్నా మెరుగైన ర్యాంకులు సాధించి మన విద్యార్థులను దేశంలోనే టాప్ పొజిషన్ లో నిలబెట్టడమే ప్రధాన లక్ష్యం అని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం మరింత కావాలని కోరారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలోనే ప్రతి ఎన్ఐటీల్లో నందిగామ చైతన్య విద్యార్థులు ఉండే విధంగా చేస్తూ వచ్చామని రాబోయే రోజుల్లో ప్రతి ఐఐటీలో నందిగామ చైతన్య విద్యార్థి ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మా కళాశాలకు ఏది పోటీ రాదని మాకు వేరే ఎవరితో పోటీ లేదని ఐఐటి ఎన్ఐటీ సీట్ల సాధనే మా ప్రధాన లక్ష్యమని, మట్టిలో మాణిక్యాల వెలికితీస్తూ గ్రామీణ విద్యార్థులను జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ ఆకాంక్ష అని తెలియజేశారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు(రాజేష్) సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పండ్ల వర్తక సంఘ అధ్యక్షులు శాయన గాంధీ, ఫ్రూట్ హాకర్స్‌ను కలసి మద్దతు తెలపాలని వడ్డాది రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షా, కార్యదర్శులు కసిరెడ్డి సత్యవతి, దగాని నిశ్చల, వర్తకులు తోట హరిబాబు, కొమ్మిరెడ్డి ఆదినారాయణ, బి.గోవిందు, వడ్డాది వెంకటరమణ, వడ్డాది శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో సోషల్ మీడియా సభ్యులతో సమావేశం

విశాలాంధ్ర-అవనిగడ్డ : మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని జనసేన పార్టీ ఐటి విభాగం మరియు సోషల్ మిడియా సభ్యులతో మచిలీపట్నం బండి రామకృష్ణ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వల్లభనేని అనుదీప్, బండి విజయ్, కొల్లు పునీత్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఐటి కో ఆర్డినేటర్ సుదాని నందగోపాల్, బచ్చు కృష్ణకుమారి, కురేటి రాఘవ, కోసూరు అన్వేష్, రేపల్లె రోహిత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సంకల్ప ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మచిలీపట్నం పార్లమెంట్ ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌లకు స్వాగతం పలుకుతూ తలపెట్టిన సంకల్ప ర్యాలీని విజయవంతం చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు పిలుపునిచ్చారు. ఈ నెల 9 వ తేది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఘంటశాల మండలం, శ్రీకాకుళంలోని శ్రీ కాకులేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికై ద్విచక్ర వాహనాలతో అవనిగడ్డకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సోమవారం మండలి బుద్ధప్రసాద్ నివాసంలో శేషుబాబు విలేకరులకు తెలిపారు. ఘంటశాల మండలం శ్రీకాకుళం నుండి ర్యాలీ ప్రారంభం అయ్యి కోడాలి, చల్లపల్లి, మోపిదేవి మీదుగా అవనిగడ్డ చేరుకుంటుందని అనంతరం అవనిగడ్డ లోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల్లోని ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని సంకల్ప ర్యాలీని విజయవంతం చేసి కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు పాల్గొంటారని అన్నారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో బాలశౌరి, బుద్ధప్రసాద్‌ల ఇరువురి సారధ్యంలో జరిగిన అభివృద్ధికి నేటి పాలకులు వ్యతిరేకంగా పనిచేయడం వల్ల అవనిగడ్డ అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందని మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ సారధ్యంలో అవనిగడ్డ అభివృద్ధి సాధ్యం అవుతుందని అది ఎన్.డి.ఎ కూటమిలో మాత్రమే సాధ్యం అవుతుందని శేషుబాబు అన్నారు.

ఇఫ్తార్ విందులో ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : మచిలీపట్నంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రెవిన్యూ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎంపీ వల్లభనేని బాలశౌరి గారు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ గారు, మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర గారు, జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ గారు, తదితర నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఎంపీ బాలశౌరి గారు మాట్లాడుతు ముస్లిం సోదరులు, సోదరిమణులు ఈ రంజాన్ మాసంలో ఎంతో నిష్టతో ఉపవాసం చేసి, అల్లాకు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని, ముస్లీమ్ సోదరుల రంజాన్ విశేషం గురించి అందరికి తెలియజేసార ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. రంజాన్ దీక్షలు ప్రపంచానికి ఎంతో క్రమశిక్షణ నేర్పించాయ్ ఎంతో కఠినమైన ఈ దీక్షలు ఆచరించి మీలో ఉన్న స్వచ్ఛమైన భక్తిని జీవితానికి అన్వయం చేసి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు నా ముస్లీమ్ సోదరులు. . రంజాన్ అంటే మాకు ముఖ్యంగా హాలీమ్ గుర్తుకొస్తుంది. కాని ముస్లీమ్ సోదరులతో స్నేహమంటే ఆ స్నేహం హాలీమ్ కంటే మదురంగా ఉంటుంది. అందుకే నేను ముస్లీమ్ సోదరులను ఎక్కువగా ఇష్టపడతాను అభిమానిస్తాను. ప్రవక్త మహమద్ చెప్పిన వాఖ్యంలో నాకు నచ్చినది నిజం మనసుకు నెమ్మదినిస్తుంది. అబద్ధం మనసులో అలజడిని రేపుతుంది. వాస్తవానికి తన మనసును శుభ్రపరచుకున్నవాడే సఫలం అవుతాడని. వాస్తవాన్ని అణగదొక్కిన వాడు విఫలమౌతాడని ఆ అల్లా సందేశం